RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 20 పేజీలు - 5 వెల - 02/- శనివారం 14 డిసెంబర్ 2024



● పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి ● ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి ● రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి ● మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి ● నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి ● తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి ● కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ ● పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ ● కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ - కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా వివరాలు 2లో

# అల్లు అర్జున్ అరెస్ట్




**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు అయ్యారు. పుష్ప 2 సినిమా బెన్ ఫిట్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సంధ్య థియేటర్ ఓనర్, అల్లుఅర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఓనర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తాజాగా అల్లుఅర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో స్టేషన్ వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఇటీవల అల్లుఅర్జున్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

● కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో వివరాలు 2లో




# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

● ఎందరో మహానుభావుల అనుభవసారం
● నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
● లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక


# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ అరెస్టు చేయడం ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు అర్థమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ వేదిక వద్ద భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని, కానీ అది చేయకుండా వ్యక్తిగతంగా అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో సినీ నటులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నార నేది మరోసారి నిరూపితమైందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నానని అన్నారు.**అల్లు అర్జున్ అరెస్టులో పోలీ సుల తీరు దారుణం: బండి సంజయ్...** వివరాలు 2లో

# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

● ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా
● జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాను న్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వివరాలు 2లో



# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

● పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని వివరాలు 2లో

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజా ప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**అక్షర వేదం/న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.



# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అరెస్టు సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం ఈ అరెస్టును ఖండిస్తూ బట్టలు మార్చుకోవడానికి సమయం ఇవ్వకుండా బెడ్ రూమ్ నుంచి నేరుగా అరెస్టు చేసి తీసికెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. ఒక జాతీయ అవార్డు గ్రహితను, ప్రముఖ హీరో పట్ల ఈ రకంగా అమర్యాదగా వ్యవహరించి అవమానించి అగౌరవపరిచిన తీరు ఎంత మాత్రం సమర్థనీయం కాదని అన్నారు. తన నటనతో భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఓ నటుడు పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించి ఉండాల్సిందని తెలిపారు. సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించడం చాలా దురదృష్టకరం, అయితే ఇది భారీ జనసందోహాన్ని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రమే ఈ ఘటన నొక్కి చెబుతుందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలన్నారు. **తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదు: రాజాసింగ్...** తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ట్విట్టర్ వేదికగా స్పందించిన రాజాసింగ్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమేనని, జాతీయ అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్ కాదని అన్నారు. అలాగే అల్లుఅర్జున్ తన విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వం తెచ్చారని తెలిపారు. ఆయన నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం, అసమంజసమైనదని వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్‌ఎస్‌ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు‘ అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు‘ అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేద్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా



గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ’సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు‘ అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

- రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది
- రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు : మాజీ మంత్రి కేటీఆర్


**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 13:** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలులో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై



మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# హైడ్రాతో స్థానికుల్లో ఆందోళన

- చావులకు రేవంత్‌రెడ్డి బాధ్యుడు : కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 13:** మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతల భయంతో ఆటో డ్రైవర్ రవీందర్ హఠాన్మరణం చెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చావుకు కారణం నువ్వు.. నీ హైడ్రా బుల్డోజర్లు కారణం కాదా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హైడ్రాతో పేదల్లో భయం నింపింది.. పేదల గూడులను కూల్చమన్నది నువ్వు కాదా అని నిలదీశారు. డీపీఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్‌లు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది నువ్వు కాదా అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే.. రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజర్లే అని మండిపడ్డారు. అమాయకులను బలితీసుకుని.. వారి బతుకులను ఛిద్రం చేసి, వాళ్ల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసిందన్నారు. తన ఇంటిని కూల్చివేస్తారని దిగులు చెందిన ఆటోడ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన రామంతాపూర్‌లో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీకి చెందిన రవీందర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూసీ కూల్చివేతల్లో భాగంగా తమ ఇంటిని కోల్పోతామని కొద్దిరోజులుగా దిగాలుగా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. రోజూ మాదిరిగానే గురువారం నాగోల్ నుంచి ఇంటికి వస్తుండగా గుండెపోటు రావడంతో రవీందర్ మృతిచెందాడు. తన ఇంటిని కూల్చివేస్తారనే ఆవేదనతోనే మరణించినట్టు కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుండెపోటుతో రవీందర్ మృతి చెందిన విషయం సోషల్ మీడియాతోపాటు స్థానిక గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది.

# మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 13:** భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

# సీ.ఎం.ఆర్.ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే..



అక్షర వేదం/పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ . కే గార్డెన్స్ లో శు క్రవారం రోజున పెద్దపల్లి మండలం మరియు పట్టణానికి సంబంధించిన 72 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు (?72,01,052) 72 లక్షల 1 వెయ్యి 52 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 664 మంది లబ్దిదారులకు ?1.54 కోట్ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా తాను నీకంటూ గా ప్రజలకు ఫ్రీగా ఇస్తాను పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే సిఎం రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి వినలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సు




హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షర వేదం) : అంతర్జాతీయ ఏఐ కంపెనీ అయిన ఫినోమ్ ఇటీవల నగరంలో నిర్వహించిన మొదటి ఐయామ్‌ఫినోమ్ ఇండియా సదస్సు విజయవంతం అయినట్లు ఫినోమ్ సహ వ్యవస్థాపకుడు, ప్రెసిడెంట్, సీఓఓ హరి బాయిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 500 మంది సీనియర్ హెచ్ ఆర్ నిపుణులు, సిఎక్స్‌ఓలు, సిహెచ్‌ఆర్‌ఓలను ఏక తాటిపైకి తీసుకొచ్చిన ఈ కార్య క్రమం మేధస్సు, ఆటోమేషన్, అనుభవం ద్వారా ప్రతిభావంతులను పొందడం, భవిష్యత్తును పునర్నిర్వచించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ఫినోమ్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు మహే బాయిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సదస్సును ప్రారంభించి భారత దేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌ను రూపొందించడంలో ఏఐ, ఆటోమేషన్ కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారని తెలిపారు.

# శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక (రి.నం 595/24) వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి 2025 సంక్రాంతి ప్రతిభా పురస్కారాల వేడుక

అక్షరవేదం/కరీంనగర్: శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక (రి.నం 595/24) వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి 2025 సంక్రాంతి ప్రతిభా పురస్కారాల వేడుక కరీంనగర్ వేదికగా జనవరి మాసంలో నిర్వహిస్తున్నారు విద్య,వైద్య, వ్యాపార,వాణిజ్య,సాహిత్య నాట్య,కళ,గాన, పర్యావరణ,నటన, దర్శకత్వ, ఛాయాచిత్రగ్రహణ,పాత్రికేయ,విభిన్న విలక్షణ,నాటక,చిందు యక్షగాన,వాస్తు,జ్యోతిష్య అలంకరణ రంగాలతో పాటు ఇతర రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారు ఈ డిసెంబర్ 31 లోపు మీయొక్క దరఖాస్తులు పంపి మీ పేర్లను నమోదు చేసుకోగలరు.పురస్కార గ్రహీతలకు జాతీయస్థాయి సంక్రాంతి పురస్కారం, ఫ్రేమ్ చేపించిన పురస్కార పత్రం, స్వర్ణ కంకణం, శాలువాతో ప్రముఖుల చేతుల మీదుగా వేదమంత్రోచ్ఛారణతో సకల సన్మాన సత్కారాలతో సగౌరవంగా సన్మానించి మీ ప్రతిభకు పట్టాభిషేకం చేయడం జరుగుతుంది కావున ఆసక్తి గలవారు అర్హత పత్రాలతో నిర్ణీత సమయంలోపు కార్యక్రమ నిర్వాహకులను సంప్రదించగలరు.కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలకు 9666 375277,94932 65277 నంబరుల యందు మీ యొక్క పూర్తి సమాచారంతో సంప్రదించగలరు.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గాయత్రి విద్యానికేతన్‌కి ప్రథమ స్థానం - రాష్ట్ర స్థాయికి ఎంపిక



అక్షరవేదం/పెద్దపల్లి: ఈ నెల 11 వ తేదీ నుండి 13 వరకు ఎన్టిపిసి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో,జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినిలు నూర్ ఫాతిమా,అమీమా తహరీమ్ లు వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంలో భాగంగా ప్రొడ్యూసింగ్ ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ వేస్ట్ మెటీరియల్ అనే ఉప అంశం పైన చేసిన ప్రయోగం జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రదర్శనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష మరియు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి సందర్శించారు. జిల్లా విద్యాధికారి మాధవి విద్యార్థినీలను అభినందించి వారికి జ్ఞాపిక ప్రదానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్స్ సదానందం, శ్రీనివాస్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్‌కు రామగుండం సీపీ కౌన్సెలింగ్..



అక్షరవేదం/పెద్దపల్లి:పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్స్ లో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్ లలో మార్పులో భాగంగా మానవీయ కోణంతో మంచి జీవితం అనే నినాదం తో రౌడీ షీటర్స్ లో మార్పు కోసం కౌన్సిలింగ్ నిర్వహించి ఒక అవకాశం ఇస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రలోబలతోనైనా నేరాలలో పాలుపంచుకోకూడదు శుక్రవారం కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలి అని,నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసిన,ఎలాంటి తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు.రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని,రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా గంజాయి అమ్మిన,కొని సరఫరా చేసిన,అక్రమ రవాణా చేసిన, తాగిన,నిల్వ ఉంచిన,ప్రలోభాలకు గురై భూ కబ్జాలు,ప్రజలను భయపెట్టడం,ఆస్తుల ధ్వంసం చేయడం,ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని పిడి యాక్ట్ అమలు హెచ్చరించారు.ప్రతి ఒక్కరి కదలికలు,చర్యలు మాకు తెలిసిపోతాయన్నారు.భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని, నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి రౌడి షీట్ ఓపెన్ తరువాత నుండి ఎప్పటి వరకు మీ యొక్క ప్రవర్తన కదలికలు తెలుసుకొని రికార్డ్స్ పరిశిలించి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్.పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని,పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐ లు,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి: ఎమ్మెల్యే...



అక్షరవేదం/పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలో (టి ఎఫ్ ఐ డి సి ) నిధుల ద్వారా త్వరలో ప్రారంభం కానున్న పనులను శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కొరకు నెల రోజుల క్రితం 30 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేసుకుని పనులు మొదలు పెట్టడం జరిగిందని 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు మొదలు పెట్టడం జరిగిందని ఈనెల 4వ తేదీన పెద్దపెల్లి పట్టణానికి విచ్చేసినటువంటి సిఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా 4 ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్కు ఏర్పాటు చేసుకోవడం మిగతా 11 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతరత్రా పనులను చేసుకోవడం జరుగుతుంది అని పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రానున్న ఆరు నెలల్లో మరో 45 కోట్ల రూపాయల తో పనులు చేయుటకు అనుమతులు తీసుకోవడం జరిగిందని పెద్దపల్లి పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు,జెండా చౌరస్తా జెండా నుండి మజీద్ వరకు అలాగే జెండా నుండి సుభాష్ విగ్రహం వరకు 75 లక్షల రూపాయలతో 40 ఫీట్లతో బిటి రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఏఈ కౌన్సిలర్లతో కలిసి రోడ్డు వెడల్పు స్థలాలను పరిశీలించడం జరిగిందని పెద్దపల్లి పట్టణ ప్రజలకు వారి అనుకూలంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు, మురికి కాలువలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించగలరని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న, భూతగడ్డ సంపత్, పాగల సోని శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్,గైనకాలజిస్ట్,రెడియాలజిస్టే నిర్వహులకు సమావేశం నిర్వహించిన వైద్య, ఆరోగ్య శాఖాధికారి...

అక్షరవేదం/పెద్దపల్లి:పెద్దపల్లి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందరంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్,రెడియాలజిస్టేలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి మట్లాడుతూ..ఖచ్చితంగా (పీసి %డ% పి ఎన్ డి టి) రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి, ధరల పట్టిక, వైద్యుల పేర్లు మరియు సేవల వివరాలు ప్రజలకు అగుపడే విదంగా ప్రదర్శించాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్ట రీత్యా నేరం. ఇచ్చుట పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పబడదు అని బోర్డులు వీలు అయినన్నిస్కానింగ్ కేద్రాలలో ప్రదర్శించాలి అని అన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ చేయడం (పిసి %డ% పి ఎన్ డి టి) యాక్ట్ -1994 ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అని అన్నారు. ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమా మరియు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల (18) గైనకాలజిస్ట్ లు, (3) రెడియాలజిస్ట్ లు పాల్గోన్నారు.




# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




అక్షర వేదం/గోదావరిఖని డిసెంబర్13: ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ , విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలకు విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సైన్స్ ఫెయిర్...!

## - విద్యార్థులను అభినందించిన కలెక్టర్...





అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ -13: పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టిపిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సైన్స్ ఫెయిర్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ స్కూల్‌లో ఆకస్మికంగా తనిఖీ



అక్షరావేదం/రామగిరి: శుక్రవారం పన్నూరు లోని కేజీబీవీ స్కూల్ ను జేసీ డి.వేణు,మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ ఆకస్మికంగా తనిఖీ చేయడంజరిగింది.విద్యార్థులకు వండి పెట్టే రోజూ వారి మెనూ ను పరిశీలించి,వంట వండే వారిని విద్యార్థులకు మెనూ ప్రకారం వండి పెట్టాలని సూచించారు స్టోర్ రూమ్‌లో ఉన్న సరకులను పరిశీలించారు. వారివెంట ఎంపీడీవో శైలజా రాణి మరో ఎంఆర్ఓ,ఎంపీవో,ఎమ్ఈఓ లు ఉన్నారు.

# మెడల్స్ బహుకరణ

అక్షరవేదం/రామగిరి:శుక్రవారం మండల స్థాయి సిఎం కప్ ముగింపు కార్యక్రమాలలో భాగముగా జేఎన్టియు కాలేజ్, రామగిరి నందు ఆటలలో గెలుపొందిన వారికి మెడల్స్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి,జేఎన్టియు కాలేజ్ ప్రిన్సిపాల్,ఎంపిఓ ఉమేష్,ఎమ్ఈఓ కొమురయ్య,గోపాల్ రెడ్డి,ఎఎస్ఐ,పిఈటి లు మరియూ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

- ఇంటిపైకి వ్యాపించిన హైటెన్షన్ తీగలు
- విద్యుదాఘాతానికి గురైన బాలుడు
- విద్యుత్ అధికారులపై క్రిమినల్ కేసులు
- నమోదు చేయాలని స్థానికుల డిమాండ్





**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షర వేదం) :** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఓ పసివాడి ప్రాణాలమీదికి తీసుకు వచ్చింది. భవనంపైన గాలిపటం ఎగురవేస్తుండగా ఇంటిపైకి వ్యాపించి ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలతో విద్యుదాఘాతానికి గురై భవనంపై నుంచి కిందపడటమే కాకుండా కాలిన గాయాలతో ఓ బాలుడు అసుపత్రిపాలైన సంఘటన మంగహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు, స్థానికులు, పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం. సీతారాంబాగ్ న్యూ ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన ఎమ్ మురళి, అన్నపూర్ణ దంపతుల పెద్దకుమారుడు ఎమ్.సుమంత్(12) గోల్కొండ-2 కేంద్రీయ విద్యాలయలో 7వ తరగతి చదువుతున్నాడు. స్కూలుకు సెలవు ఇవ్వడంతో శుక్రవారం మధ్యాహ్నం తోటి పిల్లలతో కలిసి సుమంత్ తమ భవనం మొదటి అంతస్థులోని టెర్రస్ పైకి ఎక్కి గాలిపటాలు ఎగురవేస్తున్నాడు. భవనం పైనుంచి ప్రమాదకరంగా వ్యాపించిఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలకు గాలిపటం చిక్కుకు పోవడంతో ఆ గాలిపటాన్ని తీసే సందర్భంలో హఠాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై సుమంత్ భవనం పైనుంచి కింద నేలపై పడిపోయాడు. ఈ ఘటనలో చిన్నారి సుమంత్ కు రెండు తొడలతో పాటు ప్రైవేట్ పార్ట్స్(మర్మావయవాలు)కు కాలిన గాయాలు కావడంతో విషయం గమనించిన కుటుంబీకులు వెంటనే బాలుడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం సుమంత్ చికిత్స పొందుతున్నాడు. షార్ట్ సర్క్యూట్ తో భవనం పైనుంచి పడటం వల్ల అతడి చేతులకు, ఇతర శరీర భాగాల్లో కూడా గాయాలయ్యాయి. **20 యేళ్లుగా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..** సీతారాంబాగ్ న్యూ ఇందిరానగర్ లోని తమ ఇంటి భవనం పైనుంచి ప్రమాదకరంగా వ్యాపించి ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలు, ఇంటి గోడ పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వల్ల తమ కుటుంబానికి క్షణక్షణం గండంగా ఉందని గత ఇరవై యేళ్లుగా విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదని బాధిత కుటుంబీకులు మురళి, ప్రవీణ్ కుమార్, దుర్గేష్ ఆరోపించారు. తమ భవనం పైనుంచి ప్రమాదకరంగా వ్యాపించి ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను, స్తంభాలను దూరంగా తరలించాలని తాము గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ ఏఇ, ఏడి.ఇ.డి.ఇ.ఎస్.ఐలకు ఫిర్యాదులు చేసినా వారు స్పందించలేదని ఆరోపించారు. గత రెండేళ్ల క్రితం తమ ఇంటికి ఎదురుగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభం నేలకొరిగిన సమయంలో కూడా తమ కుటుంబానికి పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రస్తుతం తమ కుమారుడు సుమంత్ ఆ హైటెన్షన్ విద్యుత్ తీగలు, స్తంభం వల్లే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని కాలిన గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ శాఖ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, తమ ఇంటికి ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలను, స్తంబాలను తక్షణమే దూరంగా తరలించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగహాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు: సిపి

- గ్రూప్ - 2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు...

**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్:** కమీషనరేట్ పరిధిలో 66 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 23,969 మంది అభ్యర్థులు... డిసెంబర్ 15,16 తేదీలలో టీ జీ పి ఎస్ సి ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బన్స్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 మరియు 16 తారీఖులలో రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా మొత్తం 23,969 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని అందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలలో 9018, మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 48 పరీక్షా కేంద్రాలలో 14,951 మంది హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-%××% పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 300 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బన్స్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు గారు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.



# ఒరిస్సా కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య...

- బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయం: సీపీ








**అక్షర వేదం/భసంత్ నగర్:** ఇటుక బట్టిల్లో పని చేసే వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించడమే లక్ష్యంగా వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభించినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి పేర్కొన్నారురామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరీ నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీస్ ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టీలలో పలక బలపం పట్టవల్సిన చీట్టి చేతులు ఇటుక బట్టీలలో తల్లితండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడడంతో పాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాల్సిందేనని ముఖ్య ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూములను పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సిపి మాట్లాడుతూ.... వలస కార్మికులు బతుకు దెరువు కోసం స్వరాష్ట్రం వదిలి వేలాది కిలోమీటర్ల దూరం వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్నారు. వారి పిల్లలు సైతం వారి చెంతనే ఉంటూ భవిష్యత్తు కార్మికులుగా మారుతున్నారు. ఇక్కడ 70 మంది పిల్లలు ఉన్నారు వాళ్లకి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా భాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ఇటుక బట్టిలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్.. ఏర్పాటు చేసేలా చూస్తాం అని సిపి తెలిపారు. విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేయాలని పెద్దయ్యాక ఏమవుతారు అని పిల్లలు అడగగా పోలీస్ అని చెప్పారు వాళ్ళ యొక్క ఆకాంక్షలు నెరవేరాలని పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరుకుంటున్నాను అని సీపీ అన్నారు.పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, బసంత్ నగర్ ఎస్సై స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి: కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 13:** బాల్కొండ నియోజకవర్గం పోచం పాడ్ శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ (SRSP) తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరి గిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ఈ సందర్భంగా కోరుట్ల నియో జకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చే యాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే డా.సంజ య్ కోరుట్ల నియోజకవర్గంలో భారీ వర్షాలవలన తెగిపోయిన చెరువ లకు మరమత్తులు చేయ వలసిందిగా మరియు గతంలో మంజూరు కాబడిన టి యూ ఎఫ్ ఐ డి సి 30 కోట్ల రూపా యల పనులను మొదలు అయ్యేలా చర్యలు తీసుకొని కోరుట్ల మరియు మె ట్ పల్లి పట్టణాల అభివృద్ధికి సహక రిం చాలని విజ్ఞప్తి చేశారు వీటికి మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పం దించారు

# మెట్ పల్లి మున్సిపల్‌లో డ్రై డే



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 13:** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ శుక్రవారం డ్రై డే పురస్కరించుకొని 12వార్డులో దోమల నివారణ కొర కు యాంటీ లార్వా స్ప్రే చేయడా న్ని మరియు బ్లీచింగ్ పౌడర్ చల్ల డాన్ని పరిశీలించారు మరియు వన మహెూత్సవములో భాగంగా నేషన ల్ హైవే లో ఉన్నటువంటి శాస్త్రి చౌ రస్తాలో నాటిన మొక్కలకు ట్యాంక ర్ ద్వారా నీరు పట్టడాన్ని పరిశీలిం చినారు కమిషనర్ మాట్లాడుతూ 12వ వార్డులలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే మరి యు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నా మని తెలిపినారు ప్రజలు మీ ఇళ్ల లోఉన్న కుండీలలో నీరు నింపి వా డకుండా పెట్టకండి అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు రావచ్చును ప్ర జలందరూ మీ ఇళ్లలో ఉన్నటువం టి కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగిం చాలని తెలిపినారు అనివార్డులలో ఫాగింగ్ చేయించబడుతుందని తె లిపినారు వన మహెూత్సవంలో భా గంగా శాస్త్రి చౌరస్తాలో నాటిన మొ క్కలకు ప్రతిరోజు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడం జరుగుతుందని తెలి పారు హరితహారం సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ డివైడర్లపై పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు గడ్డి తొల గిం చాలని మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టవలెనని తెలిపారు చెత్తను బ యటపడేయకుండా మీ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుతూ ము న్సిపల్ సిబ్బందికి సహకరించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇం చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం నరసయ్య పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం నా అదృష్టం: అదనపు కలెక్టర్



**అక్షరవేదం/కమాన్ పూర్:** శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ స్వామిని ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బి. రాజేంద్రతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కాంతారెడ్డి అదనపు కలెక్టర్ వేణుకు మరియు జిల్లా సరఫరాల శాఖ అధికారి బి.రాజేందర్ లను ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతారెడ్డి వారిని శాలువతో సత్కరించారు. ఆలయ పూజారి రామాంజనేయ స్వామి వారి వద్ద పూజలు చేయించి అభిషేకం చేశారు. ఆదివారహస్వామి పెద్దపెల్లి జిల్లాలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని ఇక్కడి ప్రజలు చాలా అదృష్టవంతులని ఆయన అన్నారు. అలాగే ఆదివారా స్వామి వివరాలను ఈవో కాంత రెడ్డి నీ అడిగేది తెలుసుకున్నారు. ఆయన వెంట డిటి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



**అక్షరవేదం/రామగిరి:** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో పలువురికి క్షయ వ్యాధి పరీక్షలను ఎస్ టి ఎస్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ శారద నిర్వహించారు. మొత్తం 80 మందికి పరీక్షలను నిర్వహించారు. అలాగే ఆ శాంపిళ్లను జిల్లా ప్రభుత్వ ఆర్ఎన్టిసిపి లేబుల్లో మరియు సిబిఎన్ ఎ ఎ టి మిషన్లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ కాకపోతే ఎక్సరే పెద్దపల్లి మెయిన్ హాస్పిటల్ కు నిక్షయ్ శివీర్ కు ప్రభుత్వ వాహనంలోపంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 14న నాగారం గ్రామంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరెడ్డి హెచ్ ఎస్ రాజేశ్వరి ఏఎన్ఎంలు బాల భారతి శ్రీలత శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన కమాన్ పూర్ విద్యార్థి...



**అక్షరవేదం/కమాన్ పూర్:** కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న జే వర్షిత 9వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు ఎంపికయ్యారు. పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి లో జరుగుతున్న ప్రదర్శనలో కమాన్ పూర్ విద్యార్థి వర్షిత ఇంటలిజెంట్ హెల్మెట్ లకు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. చివరి రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక జరగగా కమాన్ పూర్ విద్యార్థిని ప్రదర్శన ఆకర్షణగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. కమాన్ పూర్ విద్యార్థి ఎంపిక కావడాన్ని మండల విద్యాధికారి ఐ విజయకుమార్ జై వర్షిత గైడ్ గా వ్యవహరించిన పి సతీష్ ఉపాధ్యాయుని అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో రాణించి కమాన్ పూర్ పాఠశాల పేరును పేరు ప్రఖ్యాతలుగాంచాలని విజయ్ కుమార్ కోరారు. అలాగే వర్షిత ఉపాధ్యాయులు అభినందించారు.

# రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు కృషి

**• సింగరేణి భూ సేకరణ పరిహారంపై సంబంధిత రైతులతో చర్చించిన కలెక్టర్...**





**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్-13:** భూసేకరణ కింద భూములు అందించే రైతులకు నిబంధనల ప్రకారం సింగరేణి సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కోర్టు ఆదేశాల ప్రకారం రైతులు, సింగరేణి సంస్థ ప్రతినిధులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి భూ సేకరణ పరిహారం పై సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,.రామగిరి మండలం సుందిల్ల , ముత్యాల గ్రామాలలో సింగరేణికి సంబంధించిన భూసేకరణ అంశంపై రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సింగరేణి జిఎం 1 లలిత్ కుమార్ , రామగిరి తహసిల్దార్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు అన్నదానం



**అక్షర వేదం/మంథని:డిసెంబర్ 13:** మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య, విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి,వనిత కుమారి,సిబ్బంది బియ్యా బాని,రాజన్న, సుజాత ,అనసూర్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమతో యువతకు ఉపాధి కల్పించాలి

**• తెలంగాణ గిరిజన సంఘం(టిజిఎస్)డిమాండ్**

**అక్షర వేదం/బయ్యారం, డిసెంబర్ 13:** బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్ , భూక్య హరి నాయక్ తెలిపారు. ప్రజా సమస్యల అధ్యయనం లో భాగంగా బయ్యారం మండలంలోని కొత్తగూడెం, లింగగిరి తండా, బాలాజీ పేట, సంతులాల్ పోడ్ తండా గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను ప్రక్కదోవ పట్టించే విధంగా ఉందని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో పేర్కొన్నారని, కానీ దానిని ఏర్పాటు చేయడంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని చేసిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఉక్కు పరిశ్రమ పట్ల సరియైన శ్రద్ధ చూపడం లేదని అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశాలు లేవని చెప్పడం అనేది బిజెపి ప్రభుత్వం విభజన హామీని తుంగలో తొక్కి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు. గతంలో ఇక్కడ ఇనుప ఖనిజ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం నివేదిక సమర్పించిందని అయినా దానిని పక్కనపెట్టి ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని, మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పలు అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా వెంకటేశ్వర్లు, శోభన్ నాయక్ , మన్సూర్ నాయక్ గ్రామ కార్యదర్శి సతీష్ , మోహన్ , బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

**• తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**అక్షర వేదం/గార్ల, డిసెంబర్ 13:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇచ్చిన వాగ్దానాలలో అర,కొర తప్ప ఏ ఒక్క హామీలను అమలు చేయలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చెప్పి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గార్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జి సక్రు ప్రసంగిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు విముక్తులను చేస్తామని,మూడు విడతలలో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అరకొరగా మాఫీ చేసి ఇక చేతులు దులుపుతున్నట్లు కనబడుతుందని , ఐదు లక్షలకు పైచిలుకు రైతుల రుణాల మాఫీ కాలేదని, అనేక మంది రైతులు రోడ్లమీద కొచ్చి ఆందోళన నిర్వహిస్తున్న పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గార్ల మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ గణేష్, న్యూ డెమోక్రసీ గార్ల మండల నాయకులు, పీవైఎల్ మండల కార్యదర్శి బి మంగీలాల్, అఖిల భారత రైతు కూలి సంఘం మండల ఉపాధ్యక్షులు మాలోతు మాన్య, గొల్ల మాధవరావు, పాలెపు వెంకటేశ్వర్లు, భద్రాజి, అజయ్, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణకు బయలుదేరిన మెట్ పల్లి ఆర్టీసీ బస్సు



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 13:** మెట్ పల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు మొట్టమొదటి సా రిగా టి జీ ఎస్ ఆర్టీసీ మెట్ పల్లి డి పో నుండి అరుణాచలం గిరిప్రదక్షి ణ దర్శనార్థమై శుక్రవారం రోజున బస్సు బయలుదేరినది. ఇలాంటి సౌకర్యం కల్పించినందుకు భక్తులు సంతోషం వ్యక్తం పరిచారు. అలాగే మెట్ పల్లి డిపో మేనేజర్ టి .దేవ రాజ్ మాట్లాడుతూ మొదటి సారి అరుణాచలం వెళ్లేందుకు సహకరిం చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తె లియజే సినారు. ఇలాంటి పుణ్యక్షే త్రాలకు సౌక ర్యం కల్పించినందుకు డిపో మేనేజర్ టి దేవరాజు ని ప్ర యాణికులు ఆభినం దించారు. ఇట్టి సౌకర్యాన్ని వినియో గించుకున్న భ క్తులు చాలా ఆనందం తో బయలు దేరడం జరిగింది అని తెలిపినా రు. ఇట్టి కార్యక్రమంలో అగయ్యా ఆర్ హెచ్ సీ.నాగన్న నాగేష్ రాఘవ వే ణు రాములు సురేష్ శేఖర్ మరి యు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బలవంతపు బదిలీలను వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులు...

**• దిగివచ్చిన యాజమాన్యం ఆగిన బదిలీలు...**



**అక్షర వేదం/గోదావరిఖని:** సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల చిన్నచిన్న తప్పిదాల వలన కార్మికులను ట్రాన్స్ఫర్లు చేయాలని నిర్ణయించి జో న్ కు నలుగురు చొప్పున బదిలీ చేస్తామని యాజమాన్యం ప్రయత్నం చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆర్ జీ 1. డివిజన్ పరిధిలోని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించి జిఎం ఆఫీస్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా తేదీ:13-12-2024. రోజున కార్మిక సంఘాల నాయకులతో జీ ఎం జరిపిన చర్చల అనంతరం కాంట్రాక్టు కార్మికుల బదిలీలను నిలిపివేయడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి రిమార్కులు లేకుండా కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించుకోవాలని పని ప్రదేశాల్లో ఏమైనా సమస్యలు ఉంటే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఆర్ జీ 1. జీ ఎం లలిత్ కుమార్ కాంట్రాక్టు కార్మికులకు సూచించడం జరిగింది. అదేవిధంగా కార్మిక సంఘాల నాయకులు హెచ్ ఎం ఎస్ నుండి రియాజ్ హమ్మద్, సి ఐ టి యు నుండి రాజిరెడ్డి, ఐ ఎఫ్ టీ యు నుండి ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్ లు కార్మిక సంఘాల నాయకులు అప్పారావులి లు మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల వేధింపులు మానుకోవాలని చీటికి మాటికి కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా యాజమాన్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. యాజమాన్యం వీటి పైన సానుకూలంగా స్పందించి భవిష్యత్తులో ఇలాంటివీ జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట వేణు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విభజన చట్ట హామీ ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మాణం చేయాల్సిందే

**• ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య**

**అక్షర వేదం/బయ్యారం,డిసెంబర్ 13:** పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదని రాతపూర్వక సమాధానంలో పేర్కొనడం ఇది అత్యంత హాస్యాస్పదమైనది. విభజన చట్టంలో పొందుపరిచిన నాడు ముడి ఖనిజ నిల్వల ప్రస్తావనే రాలేదు. ఉక్కు పరిశ్రమ స్థాపనకు ఖనిజ నిల్వలకు సంబంధం లేదు. ఖనిజం వుంటేనే ఉక్కు పరిశ్రమ పెట్టాలనే నిబంధన ఏమీ లేదు. విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ముడి ఖనిజాన్ని కేటాయించలేదు. 600 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఛత్తీస్ఘడ్ రాష్ట్రం నుండి ముడి ఇనుప ఖనిజాన్ని 400 కిలోమీటర్ల దూరంలో వున్న బయ్యారం సమీపంలోని మాదారం నుండి డోలమైట్ ను,భద్రాద్రి జిల్లా నుండి బొగ్గును తీసుకెళుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ లక్షల కోట్ల రూపాయల లాభాలను గడిస్తుంది. బయ్యారానికి చత్తీస్ ఘడ్ ఇనుప ఘనులు 200 కిలోమీటర్ల లోపే వుంటాయి. 15కిలో మీటర్ల దూరంలో మాదారం డోలమైట్,25కిలోమీటర్ల దూరంలో ఇల్లందు బొగ్గు ఘనులు వున్నాయి. దీని ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమకు చత్తీస్ ఘడ్ నుండి ముడి ఖనిజాన్ని తెచ్చుకొన్నా విశాఖ స్టీల్స్ కంటే ఎక్కువ లాభాలు వస్తాయి. అన్ని వనరులు ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను కుంటి సాకులతో ఎగవేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తున్నది. విభజన చట్టంలో పేర్కొన్న తెలంగాణ హక్కు అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమని సాధించటానికి కృషి చేయాల్సిన మంత్రి కిషన్ రెడ్డి ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని ప్రకటించటం బాధ్యత రాహిత్యం. బయ్యారం ఉక్కు పరిశ్రమ తెలంగాణ ప్రజలు సాధించుకున్న చట్టబద్ధమైన హక్కు. అది సాధ్యం కాదు అని ప్రకటించే హక్కు, అధికారం కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదు. చట్ట ప్రకారం విధిగా బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. కుంటి సాకులు చెబుతూ ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకుండా తప్పించుకుంటే బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని,ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య అన్నారు.

# వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

**• అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం**

**అక్షర వేదం/నర్సంపేట, డిసెంబర్ 13:** (ఎఐపీకేఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి దేశంలోని రైతాంగం పట్ల, వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ.ఐ. పీకేఎస్.వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి, చంద్రన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట 5 నుండి 7 కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని, పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలువిధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెట్ పల్లి నూతన ఎస్సైగా కిరణ్ కుమార్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 13:** మెట్ పల్లి నూతన ఎస్సైగా పి. కిరణ్ కుమార్ నియమితులయ్యా రు. ఈ మేరకు ఎస్పీ అశోక్ కుమార్ శు క్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్లాపూర్ ఎస్సైగా ఉన్న ఆయనను బదిలీ చేసి మెట్పల్లి ఎస్సైగా ని యమించారు. ఇదివరకు మెట్ పల్లి ఎస్సైగా ఉన్న ఎం చిరం జీవి నిజామాబాద్ జిల్లా నంది పేట కు బదిలీ అయిన విషయం తెలిసిందే.

# నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలను పరిశీలించిన సుజిత్ రావు




**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 13:** మొగిలి పేట గ్రామం లో నూతనం గా నిర్మిస్తున్న కోటి లింగాల ఆల య పనులను పర్శిలించిన టీపీ సీసీ డెలిగేట్ సుజిత్ రావు వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవ ర్ధన్ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్ దే వాలయ చైర్మన్ నరేష్ దండవేణి న ర్సయ్య గోల్కొండ గంగ రెడ్డి (బా బ్జి)బాలి మహేందర్ నర్సారెడ్డి సా యిరాం నైనేని లక్ష్మణ్ నడిపన్న ఇ తర వీడీసీ సభ్యులు దేవాలయ క మిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కీచక కిష్టయ్యపై పోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు...

**- స్కూల్ క్లాస్ రూమ్లో విద్యార్థునులతో అసభ్యకరంగా ప్రవర్తన**



**అక్షర వేదం/వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ధరూర్ స్టేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేస్తున్న పెద్ద గొల్ల కిష్టయ్య పోచయ్య, వయస్సు: 58 సంవత్సరాలు, వృత్తి:టీచర్, నివాసం: అక్నాపూర్, నవాబుపేట మండలం రోజు స్కూల్ కి తాగచ్చి పిల్లలతో అసభ్యంగా ప్రవర్తించడం, పిల్లలపై ఎక్కడపడితే అక్కడ చేయి వేయడం, అందంగా ఉన్నావని చెప్పి డ్రెస్ విపమని ఇబ్బంది పెట్టడం, చాక్లెట్లు ఇస్తానని చెప్పి అతని పైన కూర్చోబెట్టుకొని ఎక్కడ పడితే అక్కడ గిల్లటం, మెచ్యూర్ అయ్యావా అని అ ఇబ్బంది పెడుతూ ఇంట్లో వాళ్లకు చెప్తే కొడతానని బెదిరించడం జరిగిందని తెలపడంతో, ఫిర్యాదు దారురాలు తన పిల్లలకైనా ఇంకెవరికైనా ఇలా చేస్తున్నాడని అడగడంతో వారితోపాటు అదే గ్రామానికి చెందిన మరో కొంతమంది విద్యార్థినులకు ఇదే విధంగా అసభ్యంగా వ్యవహరించి ఇబ్బంది పెడుతున్నాయని తెలియడంతో, అతని మీద ఈరోజు ధరూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయనైనది. ఇట్టి ఫిర్యాదు పై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేయనైనది.

# నర్సంపేట నుండి అరుణాచలంకి ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**

**అక్షర వేదం/నర్సంపేట, డిసెంబర్ 13:** నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త తేది 20 శు క్రవారం సాయంత్రం నర్సంపేట నుండి 23 సోమవారం వరకు 4 రోజులు అరుణాచలం గిరి ప్రదక్షనకు 36సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సు ను ప్రారంభించనున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేసారు. నర్సంపేట నుండి బీచుపల్లి హనుమాన్ టెంపుల్ జోగులాంబ అమ్మవారి టెంపుల్ కాణిపాకం వినాయక టెంపుల్ వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అరుణాచలం గిరి ప్రదక్షణ దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం కలదు.కావున ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరు అని కోరారు సంప్రదించు నంబర్లు 9959226052, 8919313229 మరియు 9989038476.

